

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



బుధవారం, 28 ఫిబ్రవరి 2024







## భారత క్రికెటర్ కంటే వైసీపీ నాయకుడే ముఖ్యమా?

శతఘ్ని న్యూస్: భారత క్రికెట్ జట్టుకి 16 టెస్టు మ్యాచుల్లో ప్రాతినిధ్యం వహించి, 5 హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్టులో శ్రీ హనుమ విహారి కనబరిచిన క్రీడా పటిమ మరువలేనిదంటూ జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ రంజీ జట్టు కెప్టెన్‌గా గత ఏడేళ్లలో ఆంధ్ర జట్టు అయిదు సార్లు నాకౌట్‌కు అర్హత సాధించడంలో శ్రీ హనుమ విహారి ఎంతో సాయపడ్డారు. విరిగిన చేతితో పాటు మోకాలి గాయంతో ఆడిన శ్రీ హనుమ విహారి.. భారత్ జట్టు కోసం, మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ జట్టు కోసం తన క్రీడా శక్తినంతటినీ ధారపోశారు. ఈ రోజు ఒక వైసీపీ కార్పొరేటర్ కారణంగా ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కు, తన కెప్టెన్సీకి శ్రీ విహారి రాజీనామా సమర్పించాల్సి వచ్చింది. మన ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌కి భారత క్రికెటర్, ఆంధ్రప్రదేశ్ రంజీ టీమ్ కెప్టెన్ కంటే ఎటువంటి క్రికెట్ బ్యాక్ గ్రౌండ్ లేని స్థానిక వైసీపీ నాయకుడు చాలా విలువైన వ్యక్తిగా మారటం ఎంత అవమానం!

జగన్‌మోహన్ రెడ్డి గారూ! మన ఆంధ్రా క్రికెట్ టీమ్ కెప్టెన్‌ని రాష్ట్ర క్రికెట్ సంఘం దారుణంగా అవమానించినప్పుడు.. 'అడుదాం ఆంధ్రా' లాంటి కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయల సొమ్ములు ఖర్చు చేసి లాభమేంటి?

ప్రియమైన హనుమ విహారి గారూ.... మీరు రాష్ట్రానికి, దేశానికి ఛాంపియన్ ప్లేయర్. మీ విశిష్ట సేవలతో ఆంధ్రలోని చిన్న పిల్లల్లో స్ఫూర్తిని నింపి, క్రీడాకారులను ఉత్తేజపరిచినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తెలుగువారిగా, క్రికెట్‌ను అమితంగా ఇష్టపడే వ్యక్తులుగా మీకు జరిగిన అన్యాయానికి.... మన రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ మీ పట్ల చూపిన వివక్షతకు మేము చింతిస్తున్నాము.

మీకు భవిష్యత్తులో మంచి జరగాలని కోరుకుంటున్నాను. అలాగే ఆటగాళ్లను గౌరవించడం తెలిసిన స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌తో మీరు వచ్చే ఏడాది మళ్లీ ఆంధ్రా తరపున ఆడతారని నేను విశ్వసిస్తున్నానని శ్రీ పవన్ కళ్యాణ్ తన ట్వీట్ లో స్పష్టం చేశారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 28 ఫిబ్రవరి 2024






## గుండె నిండా విజయపు ‘ జెండా ‘

★ జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సభకు ఏర్పాట్లు పూర్తి
★ సభకు వచ్చే లక్షల మందికి సరిపడా ఏర్పాట్లు
★ మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలు
★ సభా ప్రాంగణం వద్ద అత్యవసర మెడికల్ సదుపాయంతోపాటు మెండుగా మంచినీళ్ల సదుపాయం
★ సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్
★ సభా ప్రాంగణానికి వచ్చిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు, శ్రీ పత్తిపాటి పుల్లారావు

శతఘ్ని న్యూస్: జనసేన – తెలుగుదేశం ఉమ్మడి సభ తెలుగు జన విజయకేతనం “జెండా” సభ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడు వద్ద సభకు అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 6 లక్షల మంది సభకు తరలి వచ్చే అవకాశం ఉండడంతో, అందుకు తగినట్లుగా ఏర్పాట్లను పూర్తి చేశారు. జనసేన పార్టీ పూర్తి బాధ్యతను తీసుకొని ఈ సభను నిర్వహిస్తోంది. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికలకు ఉమ్మడిగా సమాయత్తం చేసే సభగా ఇది నిలిచిపోనుంది. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఈ సభకు హాజరు కానున్న నేపథ్యంలో ఇరు పార్టీల నుంచి కార్యకర్తలు, మహిళలు కూడా పెద్ద ఎత్తున సభకు తరలి రానున్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లు అన్ని పూర్తికాగా తాగునీరు, మరుగుదొడ్లు, రవాణా ఏర్పాట్లకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా చూస్తున్నారు. దీని కోసం ఇరుపార్టీల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఇప్పటికే కమిటీలను నియమించారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సభ మొదలుకానుంది. సభా వేదికపై ఇరు పార్టీల నుంచి 500 మంది నేతలు కూర్చునేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చే అవకాశం ఉండడంతో దానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఇరు పార్టీలకు సంబంధించిన నియోజకవర్గస్థాయి నాయకులు రవాణా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బస్సులు అలాగే కార్లు జీపులు ఇతర రవాణా మార్గాల ద్వారా తాడేపల్లిగూడెం చేరుకునేందుకు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు.

★ సభా ప్రాంగణంలో విస్తృతంగా మంచినీరు ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. భారీగా జన సందోహం వచ్చే అవకాశం ఉండడంతో పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాన్ని ఇప్పటికే ఎంపిక చేశారు. ప్రత్యేక వాలంటీర్ల బృందాన్ని సిద్ధం చేశారు. రెండు పార్టీల నుంచి ఈ వాలంటీర్ల బృందం సభ ప్రాంగణంలో సేవలందిస్తారు.

★ సభా ప్రాంగణంలోని వారందరికీ వేదిక స్పష్టంగా కనిపించేలా మాట్లాడే వ్యక్తులు కూడా సులభంగా గుర్తించేలా సభా వేదికను ఏ మూల నుంచైనా చక్కగా చూసేలా ఏర్పాట్లు చేశారు. సభ పూర్తయ్యే సమయానికి రాత్రి వేళ అయ్యే అవకాశం ఉండడంతో ప్రాంగణం అంతా విద్యుత్ దీప కాంతులతో నింపారు. ప్రత్యేకమైన జోన్లుగా విభజించి ఇప్పటికే పాసులు పంపిణీ పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టీవీల్లో చూసే వారికి కూడా ప్రత్యక్ష ప్రసారం ద్వారా సభ మొత్తం వీక్షించే ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.

★ ఇరు పార్టీల అధినేతలు ప్రత్యేక హెలికాప్టర్ల ద్వారా సభకు రానున్నారు. దీంతో ఇప్పటికే హెలిపాడ్ల నిర్మాణం కూడా పూర్తయి అన్ని అనుమతులు తీసుకున్నారు. సభ ప్రాంగణం సమీపంలోనే ఒక హెలిపాడ్ ఏర్పాటు చేశారు. సభ నిర్వహణకు ప్రత్యేక వాలంటరీ కమిటీలను ఏర్పాటు చేశారు.

★ పోలీసులు సైతం సభ కోసం ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ మంగళవారం సాయంత్రం సభ ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో పరిశీలించి జనసేన పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్ తో ప్రత్యేకంగా మాట్లాడారు. జరుగుతున్న ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. వీవీఐపీల గ్యాలరీలు, అలాగే సభ కోసం చేసిన ఏర్పాట్లు గురించి ప్రత్యేకంగా ఆరా తీశారు. ఏర్పాట్లపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 500 మందికి పైగా పోలీస్ బందోబస్తు సభ కోసం వెచ్చించేలా ఇప్పటికే ఏర్పాట్లు చేశారు.

★ మంగళవారం సాయంత్రం సభ ఏర్పాట్లను జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అచ్చెన్నాయుడు గారు, మాజీ మంత్రి శ్రీ పత్తిపాటి పుల్లారావు గారు, ఎమ్మెల్యే శ్రీ రామానాయుడు గారు సభ ఏర్పాట్లను పరిశీలించారు.




## రాష్ట్ర ఉమ్మడి అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కారం

★ రాష్ట్రం నలువైపుల నుంచి భారీగా కార్యకర్తలు
★ రాష్ట్ర రాజకీయ శకంలో చిరస్థాయిగా సభ నిలుస్తుంది
★ ఉమ్మడి సభా ప్రాంగణం వద్ద మీడియాతో మాట్లాడిన జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: న భూతో అనేలా జనసేన – తెలుగుదేశం పార్టీల ఉమ్మడి సభకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు చెప్పారు. బుధవారం తాడేపల్లిగూడెం సమీపంలోని పత్తిపాడు వద్ద జరగబోయే తెలుగు జన విజయ కేతనం “ జెండా “ సభ ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరిశీలించిన అనంతరం సభా ప్రాంగణం వద్ద మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ మనోహర్ గారు మాట్లాడుతూ “రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన – తెలుగుదేశం పార్టీల చారిత్రాత్మక పొత్తు ఎంత అవసరం అనేది రెండు పార్టీల అధినేతలు ప్రజలకు వివరించి చెబుతారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంబంధించిన సమగ్ర ప్రణాళికను ప్రజలకు తెలియజేస్తారు. గత ఐదేళ్లలో జరిగిన పాలనలోని లోపాలను తెలియజేయడంతో పాటు వాటిని అధిగమించేందుకు తగిన మార్గాన్ని ఇరు పార్టీల అధినేతలు స్పష్టంగా ప్రకటిస్తారు. సభకు రాష్ట్రం నలువైపుల నుంచి లక్షలాదిగా కార్యకర్తలు తరలి రానున్నారు. దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేశాం. ఎక్కడ ఎలాంటి అవాంతరాలు లేకుండా, రెండు పార్టీల ఆధ్వర్యంలో సభ విజయవంతానికి కమిటీలు, పార్టీల వాలంటీర్లు స్వచ్ఛందంగా పనిచేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇది గుర్తుండిపోయే సభగా మిగిలిపోనుంది.

★ జగన్ నియంత పాలనకు చరమగీతం పాడాలి: శ్రీ అచ్చెన్నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు మాట్లాడుతూ “ప్రజాస్వామ్యంలో ఏ రాజకీయ పార్టీకైనా సభలు, సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉంది. ఆంధ్రప్రదేశ్ లో మాత్రం సభలు సమావేశాలు నిర్వహించుకునే హక్కు అధికార పార్టీ వైసీపీకి మాత్రమే ఉంది అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. విపక్షాలకు చెందిన సభలకు కనీసం ఆర్టీసీ బస్సులను కూడా కేటాయించడం లేదు. తెలుగుదేశం పార్టీ జనసేన ఉమ్మడిగా నిర్వహించబోయే సభకు కూడా బస్సులను కేటాయించకపోవడం దురదృష్టకరం. రెండు పార్టీల ఆధ్వర్యంలో భారీగా కార్యకర్తలు దొరికిన రవాణా మార్గంలో సభకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఉమ్మడి సభ కనివినీ ఎరుగని రీతిలో జరగనుంది” అన్నారు. సభా ఏర్పాట్లను పరిశీలించిన వారిలో రెండు పార్టీల ముఖ్య నాయకులు ఉన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 28 ఫిబ్రవరి 2024







## తాడేపల్లిగూడెం సభను విజయవంతం చేయాలి

శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరగబోయే జనసేన తెలుగుదేశం పార్టీ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చే విజయవంతం చేయాలి. టికెట్ల కేటాయింపులో ఒత్తులు భాగంగా కొంతమందికి టికెట్లు రావాల్సి వస్తుంది కొంతమంది త్యాగాలు చేయాల్సి వస్తుంది దీనిని జనసేన–టిడిపి నాయకులు అర్థం చేసుకుని సమన్వయం పాటించాలి. దయచేసి వైసీపీ పార్టీ ట్రాప్ లో పడవద్దు రేపు జరగబోయే మీటింగ్ భగ్నం చేయడానికి వైసిపి ఆడుతున్న ఒక వింత డ్రామా. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మీటింగ్ విజయవంతం చేసి మన నాయకులు యొక్క గౌరవాన్ని పెంచాలి. అధిష్టానం తీసుకున్న నిర్ణయాల ఏవైనా మనందరం గౌరవించి రాబోయే భావితరాల భవిష్యత్తుకు ఉమ్మడి కార్యచరణకై అందరం సహకరించాలి. వైసిపి పార్టీ వారి పార్టీ ఎలాగూ ఓడిపోతుందని గ్రహించి మన పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. జరగబోయే మీటింగ్లో వైసీపీకి చెందిన కొంతమంది కార్యకర్తలు చేరి మీటింగ్లో అల్లర్లు సృష్టించే ప్రయత్నం జరుగుతుంది. జనసేన తెలుగుదేశం కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి. సోమవారం రాత్రి సభా ప్రాంగణంలో వైసిపి వారు కొంతమందిని రెచ్చగొట్టి సభలో గందరగోళం సృష్టించారు ఇది వారి దిగజారుడుకు ఒక నిదర్శనం. వైసీపీ వాళ్లకు ఓటమి భయం పట్టుకుంది దయచేసి జనసేన తెలుగుదేశం కార్యకర్తలు ఈ సభను విజయవంతం చేసి వైసిపిని రాష్ట్రం నుంచి తరిమికొడదామని జనసేన నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొలిశెట్టి శ్రీనివాస్, చిలకం మధుసూదన్ రెడ్డి, మలినేని బాబి, తాతంశెట్టి నాగేంద్ర, చాగంటి మురళీకృష్ణ, బీవీ రావు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన – టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తాం



శతఘ్ని న్యూస్: నెల్లూరు: జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ వి ఆర్ కన్వెన్షన్ లో మంగళవారం జనసేన పార్టీ జిల్లా నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం ముఖ్యంశాలు.. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జనసేన – టీడీపీ పొత్తులో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ కలిసి ఉమ్మడిగా తొలి జాబితాను వెల్లడించారు. ఇందులో 94 స్థానాలకు చంద్రబాబు నాయుడు టీడీపీ తరుపున అభ్యర్థులను ప్రకటించగా.. జనసేనాని పవన్ కళ్యాణ్ గారు జనసేన తరుపున ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అయితే మొత్తానికి జనసేన పార్టీ 24 అసెంబ్లీ, మూడు లోక్సభ స్థానాలలో పోటీ చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ గారు వెల్లడించారు. కేవలం 24 సీట్లు కేటాయించడంపై జనసేన పార్టీ శ్రేణులకు కొంతవరకు బాధ కలిగినా కూడా రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఆంధ్ర ప్రజల కోసం మా అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తీసుకున్న నిర్ణయాలకు మేము కూడా కట్టుబడి ఉంటాము. జనసేన టిక్కెట్ పొందిన ప్రతీ అభ్యర్థి విజయానికి సహాయపడుతూ.. అలాగే మాకు కేటాయించిన సీట్లలో 98% స్ట్రైక్ రేట్ సాధించడం, వైస్సార్సీపీ పార్టీని ఓడించడం జనసైనికుల ప్రథమ లక్ష్యం. అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయానికి పార్టీ సభ్యులమైన మేము మనస్పూర్తిగా మద్దతిస్తున్నాము. క్రమశిక్షణ కలిగిన సైనికులుగా ఈ ఎన్నికల యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలని నిర్ణయించుకున్నాము. ఈ కీలక తరుణంలో జనసైనికులు, వీరమహిళలు, జనసేన నాయకులు, సానుభూతిపరులు అందరూ ఏకతాటిపై నిలబడి అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిర్ణయాలకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ.. జనసేన – టీడీపీ కూటమి అభ్యర్థుల గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్, ఆత్మకూరు నియోజకవర్గ ఇంచార్జ్ నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట ఇన్చార్జ్ ప్రవీణ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందర్ రామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రాజేష్, జనసేన వీరమహిళ నాయకురాలు నాగరత్నం యాదవ్, కోవూరు టేకర్ గుడిహరి రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గం కేర్ టేకర్ సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, జనసేన సీనియర్ నాయకులు రవి, శేఖర్ రెడ్డి, జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ ఇంచార్జ్ ఈగి సురేష్, ఉదయగిరి కేర్ టేకర్ కాశి, వెంకటగిరి నాయకుడు తోట కిష్టయ్య, జనసేన వీరమహిళలు కృష్ణవేణి, సుకన్య, నందిని, హసీనా, నిర్మల, ఇందిరా, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.



## 300 కార్లతో భారీ ర్యాలీ

శతఘ్ని న్యూస్: నర్సాపురం, జనసేన – టీడీపీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెంలో జరగబోయే భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి 300 కార్లతో ర్యాలీగా వెళ్ళడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలియజేశారు. నరసాపురం జనసేన పార్టీ కార్యాలయం నుండి భారీ ర్యాలీగా బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం మరియు నియోజకవర్గం నుండి జనసేన మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు భారీగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.


## జనసేన గిరిసేన 53వ రోజు



శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, సీతంపేట మండలం, కుడ్డపల్లి పంచాయితీ, పులిగుమ్మి గ్రామంలో జనసేన గిరిసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన నేత సీనియర్ రాజకీయ నాయుకులు ఎక్స్ జడ్పిటిసి, పాలకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ కర్త నిమ్మల నిబ్రమ్ మాట్లాడుతూ జనసేన టీడీపీ పొత్తులు విషయం పైన ఎవ్వరు ఎక్కడ ఎలా మాట్లాడిన మా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిర్ణయమే మాకు శిరోధార్యం అని తెలియజేయండీ. మాకు మా పాలకొండ నియోజకవర్గంలో మా ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం మాత్రమే మనం అందరం అలోచించాలి అని అక్కడ స్థానిక ప్రజలకి పాలకొండ జనసేన నాయుకులు నిబ్రమ్ గారు తెలియజేయడం జరిగింది. 2024లో ఖచ్చితంగా పాలకొండ నియోజకవర్గంలో జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థి గెలపించడానికి అందరం కలిసిగట్టుగా పనిచేయాలని నిబ్రమ్ పిలుపినివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు సవర సింహాద్రి, రాజేష్ మరియు భామిని మండలం నుండి కిషోర్ స్థానిక నాయకులు నిమ్మక రమేష్ ఎస్.రాజు ఎస్.దుర్గారావు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 28 ఫిబ్రవరి 2024


## విజయనగరం జనసేన ముఖ్య సమావేశం



శతఘ్ని న్యూస్: విజయనగరం, జనసేన పార్టీ విజయనగరం (స్థానిక పాల్ నగర్ దగ్గర) కేంద్ర కార్యాలయంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం ఉమ్మడి కార్యచరణకై మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన-తెలుగుదేశం సమన్వయకర్త మరియు జె.ఏసి కమిటీ సభ్యురాలు, మరియు జనసేన పార్టీ విజయనగరం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలవలస యశస్వి కార్యకర్తలకు దిశానిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## తిరుపతి వైసీపీ భూకబ్జాదారులు మహిళపై దాడి



శతఘ్ని న్యూస్: తిరుపతిలో వైసీపీ నేతల భూకబ్జాలు మితిమీరిపోతున్నాయి. భూ కబ్జాలకు పాల్పడి స్థానిక మహిళపై దాడి చేసిన వైసిపి శ్రేణులు. రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలను మంగళవారం జనసేన-టిడిపి నేతలు ఊకా విజయ్ కుమార్, కిరణ్ రాయల్ లు పరామర్శించారు. ఈ దాడిని వారు తీవ్రంగా ఖండించారు. బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు రానున్న ఎలక్షన్లలో జనసేన, టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రానున్నందున, ఎలక్షన్లకు ముందే తిరుపతి పరిసర ప్రాంతాలలో ఉన్న డీకేటి, ఇతర దేశాలలో ఉన్న ఎన్నారై, మహిళల స్థలాలను కబ్జాలు చేస్తూ దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలని కొందరు వైసీపీ నేతలు చూస్తున్నారన్నారు. తిరుపతిని అభివృద్ధి చేశామని పదేపదే చెబుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈ భూకబ్జాలను ఎందుకు అరికట్టడం లేదని, స్థానిక ఉపాధ్యాయ నగర్ లో సుజాతమ్మ అనే మహిళపై వైసిపి కి చెందిన భూ కబ్జాదారులు దాడి చేస్త ఈ సంఘటనను ఎందుకు ఖండించలేదని వారు ప్రశ్నించారు. రానున్న మా ఉమ్మడి కొత్త ప్రభుత్వంలో తిరుపతి ప్రజలకు అండగా ఉంటామని, కొందరు వైసీపీ నేతలు చేస్తున్న భూకబ్జాలను కచ్చితంగా అరికడుతామని, స్థానిక ప్రజలకు కిరణ్, విజయ్ కుమార్ లు హామీ ఇచ్చారు. భూ హక్కుల పరిరక్షణ అఖిలపక్ష కమిటీ సభ్యులు గుట్టా నాగరాజ రాయల్ మాట్లాడుతూ తిరుపతిలో భూకబ్జాలను అరికట్టడమే ధ్యేయంగా కమిటీని ఏర్పాటు చేశామని, బాధితులకు అండగా ఉంటామని, భూ కబ్జాలకు పాల్పడుతున్న వారు ఎవరైనా సరే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన-టిడిపి నేతలు బాబ్జి, హేమ్ కుమార్, కొండా రాజమోహన్, మునస్వామి, రాజేష్ ఆచారి, రమేష్ నాయుడు, వినోద్, సెల్వ కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లి బహిరంగ సభను జయప్రదం చేయాలి: అతికారి దినేష్



శతఘ్ని న్యూస్: రాజంపేట, తాడేపల్లిగూడెంలో జరగనున్న జనసేన-టిడిపి ఉమ్మడి బహిరంగ సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ పిలుపునిచ్చారు. మంగళవారం యల్లమ్మ ఆలయం వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న టిడిపి-జనసేన బహిరంగ సభ అత్యంత ఆవశ్యకతను సంతరించుకున్నదని తెలిపారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు. నాదెండ్ల మనోహర్ పాల్గొననున్న ఈ సభ వైసీపీ శ్రేణుల్లో దడ పుట్టిస్తోందని అన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో పేద, మధ్యతరగతి, బడుగు-బలహీన వర్గాల జీవన ప్రమాణం అట్టడుగు స్థాయికి చేరుకుందని విమర్శించారు. శాండ్, మైన్, వైన్, భూ కబ్జాలకు పాల్పడుతూ వైసీపీ శ్రేణులు ఆరాచకాలకు పాల్పడ్డారని, ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలకు దిగుతూ అక్రమ కేసులు బనాయిస్తూ వైసీపీ నియంత పాలన కొనసాగిస్తోందని, ప్రభుత్వం చేతగానితనం వలన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కుపోయిందని తెలిపారు. యువత ఉద్యోగ, ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలకు, విదేశాలకు వలసలు పోతున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు వైసీపీ ప్రభుత్వంలో తీరని అన్యాయం జరిగిందని, వారికి కేటాయించిన కార్పొరేషన్లు నామమాత్రంగా ఉంటూ సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి నవరత్నాల పథకాలకు కేటాయించారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక హత్యలు, దోపిడీలను ప్రోత్సహిస్తూ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టివేశారని, రాష్ట్రం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలన్నా, యువతకు ఉపాధి అవకాశాలు లభించాలన్నా టిడిపి-జనసేన కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అహంకార పూరిత వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు బంగాళాఖాతంలో కలిపి వేసి రానున్న ఎన్నికలలో టిడిపి-జనసేన కూటమికి పట్టం కట్టి రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయి, చేయి కలపాలని పిలుపునిచ్చారు. తాడేపల్లి బహిరంగ సభకు జనసేన కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.


## తాడేపల్లిగూడెం బహిరంగ సభను విజయవంతం చేయాలి: దొడ్డిగర్ల సువర్ణరాజు



శతఘ్నిన్యూస్:తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు సంబందించి మంగళవారం గోపాలపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు ఆధ్వర్యంలో మరియు నాలుగు మండలాల అధ్యక్షులు పోల్నాటి రాజేంద్ర, కాట్నం గణేష్, దాకారపు నరసింహామూర్తి, చోడసాని బాపిరాజు సమక్షంలో మీడియా సమావేశం గోపాలపురం మండలంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సువర్ణరాజు మాట్లాడుతూ సభ ప్రాంగణంలో స్టేజ్ మీద 500 మంది నాయుకులు మధ్య చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రాన్ని సర్వనాశమం చేసిన జగన్ రెడ్డి అలియాస్ సైకో రెడ్డి ఇచ్చిన హామీలు పక్కన పెట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి రక్షాసానందం పొందుతున్న ఈ దుర్మార్గుడున్ని గద్దె దించేలా ప్రసంగం ఉంటుందన్ని తెలియచేస్తూ ఈ జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా హోదా విషయంలో పోలవరం విషయంలో, స్టీల్ ప్లాంట్ విషయంలో, నిరుద్యోగుల యువకులకు ఉపాధి కల్పించే విషయంలో, మద్యపానం నిషేధం విషయంలో, సిపిఎస్ రద్దు విషయంలో, రోడ్ల నిర్మాణం విషయంలో, పేద ప్రజల వర్గాల వారికీ విద్యని దూరం చేసే విషయంలో రాష్ట్రాన్ని అప్పుల ఉబిలో నెత్తిన విషయంలో, ప్రజల డబ్బుని వేల కోట్ల రూపాయిల వెచ్చించి అయన ప్రకటనలకి, అయన ప్రయాణాలకి, తుగ్లక్ విధానాలను గురుంచి, దళితుల హత్యలు గురుంచి,దళిత మహిళలకు అన్యాయం జరిగిన విషయాలు గురుంచి,ప్రజలకు తెలియజేయలన్న ఉద్దేశంతోటి, మొట్టమొదటి సారిగా తాడేపల్లిగూడెంలో జరగబోయే ఈ బహిరంగ సమావేశంలో తెలియచేయాలనీ ఇరు పార్టీ శ్రేణులు ద్విగ్విజయంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు సంబందించినటువంటి నాయకులు పోసిన గణపతి, రాంలీల, సూర్యభగవాన్, శివ నాగ ప్రసాద్, నాని, జెకె శ్రీను, ఉమామహేష్, ఫణీంద్ర, నాగేంద్ర, మల్లేశ్వరరావు, వేణు, కృష్ణబాబు, తిలక్, బాబీ, వీరమళ్ళ, శ్రీను,మాదేపల్లి నాగేశ్వరావు, పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 28 ఫిబ్రవరి 2024




# మరో మరణం సంభవించకుండా పాలకులు, అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలి: నేరేళ్ళ సురేష్



శతఘ్ని న్యూస్: నగరంలో కలుషిత నీరు తాగి ఇప్పటికి ఐదుగురు మరణించారని, ఎంతమంది చనిపోతే పాలకులు, అధికారులు మొద్దునిద్ర వీడతారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల, పాలకుల ఉదాసీనతకు ఇంకెంతమంది బలవ్వాలంటూ ఆయన ధ్వజమెత్తారు. సోమవారం వాంతులు, విరేచనాలతో మృతి చెందిన చిన్నారి సరిత కుటుంబాన్ని ఆయన ప్రభుత్వాసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డయేరియాతో చిన్నారి సరిత చనిపోతే ఆ పేద కుటుంబాన్ని పరామర్శించటానికి కమీషనర్ కు, మేయర్ కు, ఎమ్మెల్యేలకు, మంత్రి రజనీకి కాస్త సమయం కూడా లేదా అంటూ దుయ్యబట్టారు. నగరంలో డయేరియా విజృంభిస్తోందని ప్రతిపక్షాలు ఎంతగా మొత్తుకుంటున్నా నగరపాలక సంస్థ ఆరోగ్య విభాగం, వైద్య, ఆరోగ్య శాఖలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ఇవి డయేరియా కేసులు కాదంటూ సమస్యని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారే కానీ సమస్యను పరిష్కరిద్దామన్న ఆలోచనే పాలకులకు లేకపోవడం శోచనీయమన్నారు. ఒకవేళ డయేరియా కాకపోయినా ప్రజలు మృత్యువాత పడుతున్నారు కదా సమస్యేమిటో కనుక్కోని పరిష్కారం చూపాలి కదా అని ప్రశ్నించారు. నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ 1400 కోట్లుగా ఉన్నా ప్రజలకు తాగేందుకు గుక్కెడు రక్షిత మంచినీరు ఇవ్వలేని స్థితిలో నగరపాలక సంస్థ కమీషనర్, మేయర్, పాలకవర్గం ఉంది అంటే అంతకన్నా సిగ్గుచేటు ఇంకోటి ఉండదని నేరేళ్ళ సురేష్ విమర్శించారు. వైసీపీ నేతలకు ప్రచారయావపై ఉన్న శ్రద్ధ ప్రజల సంక్షేమం పై లేదని జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి విమర్శించారు. వైద్య ఆరోగ్య శాఖామంత్రి రజినీ ఇలాఖాలోనే ప్రజలకు ఆరోగ్య భద్రత లేక ప్రాణాలు పోతుంటే ఇక రాష్ట్రంలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. పట్టణ ఆరోగ్య కేంద్రాలు పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని వాటి నిర్వహణను కూడా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఉండాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. మురికివాడల్లో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించాలని నగర కమీషనర్ ను ఆయన కోరారు. డయేరియాతో మరణించిన చిన్నారి సరితా కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డయేరియాతో మరో మరణం సంభవించకుండా పాలకులు, అధికారులు క్షేత్రస్థాయిలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆళ్ళ హరి కోరారు. బాధితులను పరామర్శించిన వారిలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, చెన్నం శ్రీకాంత్, పులిగడ్డ గోపి, గడ్డం రోశయ్య, సాయి తదితరులున్నారు.

## తెలుగు జనవిజయ కేతనం పోస్టర్ ఆవిష్కరించిన యల్లటూరు శ్రీనివాస రాజు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం (యల్లటూరు భవన్) నందు ఈ నెల 28 న జరగబోయే తెలుగు జనవిజయ కేతనం జెండా మీకోసం మీవెంటే బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు. ఉమ్మడి బహిరంగ సభ ను విజయవంతం చేయాలని రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు పిలుపునిచ్చారు యల్లటూరు శ్రీనివాస రాజు. యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో రాజంపేట నుండి తాడేపల్లి గూడెం బహిరంగ సభ కు వెళ్తున్న జనసేన శ్రేణులు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శింగంశెట్టి నరేంద్ర మాజీ జెడ్పీటీసి యల్లటూరు శివరామరాజు, మాజీ జెడ్పీటీసి షబ్బీర్ అహ్మద్, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, ఆకుల చలపతి, గురివిగారి వాసు, శివ శంకర్ రాజు, పత్తి నారాయణ, నారదాసు రామచంద్ర, చిట్టే బాస్కర్, మన్నెం సుబ్బయ్య, శంకర్ రాజు, మల్లి, సాయి రాజు తదితరులు పాల్గొన్నారు.




## చంద్రశేఖర్ ఆజాద్ కు నివాళులర్పించిన కూకట్పల్లి జనసేన

శతఘ్ని న్యూస్: కూకట్ పల్లి, చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి పురస్కరించుకుని కేపిహెచ్బి 5వ ఫేజ్ జనసేన పార్టీ ఆఫీసులో జరిగిన చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన ఎమ్మెల్యే కంటెస్టెడ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చంద్ర శేఖర్ ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ భారతదేశ యువతకు ఆదర్శం, మహానీయుడు, విప్లవవీరుడు ఉద్యమకారుల్లో గొప్పవాడు. నా చావు నా చేతుల్లో ఉంది. శత్రువుల చేతుల్లో లేదని తనకు తాను దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భరతమాత వీరపుత్రుడు చంద్రశేఖర ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జనసేన పార్టీ కో-ఆర్డినేటర్లు కొల్లా శంకర్, వేముల మహేష్, డివిజన్ ప్రెసిడెంట్లు కలిగినీడి ప్రసాద్, సలాది శంకర్, జెమిని సునీల్, వెంకటేశ్వరరావు, మారుతి, శేఖర్, మధుసూదన్ రెడ్డి, సుబ్బు, నామన బుల్లి రాజు, శ్రీనివాసరావు, పసుపులేటి ప్రసాద్, బండారు వెంకటేష్ మరియు వీర మహిళలు, లక్ష్మి, శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.




## ఛలో తాడేపల్లిగూడెం విజయవంతం చేయండి




శతఘ్ని న్యూస్: ఏలూరు, తాడేపల్లిగూడెం నియోజకవర్గం, ప్రత్తిపాడు గ్రామం, ఆటోనగర్ నందు బుధవారం "తెలుగు జన విజయకేతనం జెండా" పేరుతో జనసేన మరియు టిడిపి ఉమ్మడి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరు వెళ్లి విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరికీ ఉంది. కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జనసైనికులు కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా, అవినీతి, అరాచక, రాక్షస పాలనకు చరమగీతం పాడే విధంగా కలిసి సాగుదాం విజయాన్ని లిఖిద్దాం, వ్యూహం మన అధినేత పవన్ కళ్యాణ్ చూసుకుంటారు, ఉమ్మడి అభ్యర్థులను గెలిపించే బాధ్యత మనందరం తీసుకుందాము, కావున "ఛలో తాడేపల్లిగూడెం" భారీ బహిరంగ సభకు కొండపి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసైనికులు వీరమహిళలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాము అంటూ నియోజకవర్గ సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్ తెలియజేశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 28 ఫిబ్రవరి 2024


## హర్ ముస్లిం జనసేన-టీడీపీ కె సాత్



శతఘ్ని న్యూస్: చంద్రగిరి, హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్ అనే కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా, చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకుల సహకారంతో సోమవారం నుండి ప్రారంభమవుతుంది దీనికి సంబంచిన కరపత్రాన్ని చంద్రగిరి నియోజకవర్గ జనసేన – టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని విడుదల చేసిన తరువాత ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఎం.నాసీర్ మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం. నాసీర్ మాట్లాడుతూ చేతకాని, ఈ అవివేకపు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అనాలోచిత, చేతకాని నిర్ణయాల వల్ల ఈ రాష్ట్రం ఇప్పటికే అప్పుల ప్రదేశ్ గా మారిపోయింది. ఆ నాడు 2019 ఎన్నికల సందర్భంగా ముస్లిం సోదరులను ఉద్దేశించి ఏదైతే హామీలు ఇచ్చారో వాటిని తుంగలో తొక్కి ముస్లింలకు అన్యాయం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ రెడ్డి గారు మాత్రమే ఈ హర్ ముస్లిం జనసేన – టీడీపీ కె సాత్ అనే కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఏంటంటే పవన్ కళ్యాణ్ గారి ఆశయ సిద్ధాంతలు ప్రతి ముస్లింలకి చేరవేసి ఇప్పుడు ఉన్న రాష్ట్ర పరిస్థితికి పవన్ కళ్యాణ్– చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఈ రాష్ట్రానికి ఎంత అవసరమో తెలియచేసి మరీ ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి రెండు సార్లు అవకాశం ఇస్తే చంద్రగిరి నియోజకవర్గానికి ఏమి చేసిందేమి లేదు తాయిలాలు పంచుతూ అదే అభివృద్ధి అనే ధ్యాసలో ఉండి ప్రజలని ఏమార్చాలనే ఉద్దేశం తో ఉన్నాడు, చంద్రగిరి నియోజకవర్గం లో జనసేన – టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతయిన ఉంది ప్రజల ఆశీర్వాదముతో రాష్ట్రం లో పవన్ కళ్యాణ్ గారు – చంద్రబాబు గారి కూటమి గెలిచి మన చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాదంతో పులివర్తి నాని గెలిస్తే ముస్లిం సోదరులకు చేసే పనులను తెలియచేసి ముస్లింలను అభివృద్ధి పథంలో నడిపించే విధంగా ఈ హర్ ముస్లిం జనసేన–టీడీపీ కె సాత్ కార్యక్రమం ఉండబోతోంది అని తెలియచేసారు. పాకాల మండల జనసేన పార్టీ అధ్యక్షులు గురునాథ్ తలారి మాట్లాడుతూ... పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని గెలవడం ఎంతో అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం సోదరులను ఏమర్చి గెలిచిన పార్టీ వైసీపీ అని విమర్శించారు. పాకాల మండల ఉపాధ్యక్షుడు దినేష్ మాట్లాడుతూ వైసీపీని గద్దె దించి జనసేన – టీడీపీ ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపించాల్సిసిన అవసరం ఎంతయినా ఉంది అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు షఫీ మాట్లాడుతూ 2019లో ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు సంబంధించి ఎన్ని అయితే హామీలు ఇచ్చారో ఒకటి కూడా అమలు చేసింది లేదు చంద్రగిరి నియోజకవర్గంలో యువతని గంజాయికి అలవాటు చేస్తూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తప్పుదోవ పట్టిస్తూ లాభం పొందుతున్నారని తెలియజేశారు. పాకాల మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రహంతుల్లా మాట్లాడుతూ రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని స్థాపిస్తే ప్రజలకు ఎంతో మంచి జరుగుతుంది, చంద్రగిరి నియోజకవర్గంలో జనసేన–టీడీపీ ఉమ్మడి అభ్యర్థి నాని గెలవడం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం నాసిర్, పాకాల మండలంలో జనసేన పార్టీ అధ్యక్షుడు గుర్నాథ్ తలారి, టిడిపి సీనియర్ నాయకులు షఫీ, టిడిపి సీనియర్ నాయకులు ఇమామ్ సాహెబ్, పాకాల మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు దినేష్ రాయల్, పాకాల మండల ప్రధాన కార్యదర్శి రహంతుల్లా, పాకాల మండల కార్యదర్శి షాజహాన్, మస్తాన్ జనసేన నాయకులు నౌమాన్, వాసు రాయల్, తాహీర్, జనసేన పార్టీ కార్యాల ఇన్చార్జి మస్తాన్ (డాన్) మరియు జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనాద్, తిలక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన గంగారపు స్వాతి



శతఘ్ని న్యూస్: మదనపల్లి మండలం, చీకలబయలు పంచాయితీ బార్లపల్లి వద్ద జరిగిన ఆక్సిడెంట్ లో చనిపోయిన శ్రీనాద్, తిలక్ కుటుంబ సభ్యులను జనసేన పార్టీ మదనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గంగారపు స్వాతి మరియు గంగారపు వెంకట్ నరేన్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు కార్యకర్తలతో కలసి పరామర్శించారు. అనంతరం శ్రీనాథ్, తిలక్ వారి తల్లి తండ్రులకు ధైర్యం చెప్పి వారికీ ఒక్కొక్కరికి 25000 వేల రూపాయలు ఆర్ధిక సాయం చేసారు. ఈ కార్యక్రమంలో లవన్న, సరోజ, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గండికోట లోకేష్, రూరల్ ఉపాధ్యక్షులు కుమార్, జనర్దన్, రాజారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వరికోళ్ల నాగరాజు, రమేష్, ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, మురళి, జెస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు అపద్ధపు హామీలను చెప్పి నిలువునా మోసగించిన జగన్ రెడ్డి: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ మహిళా కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 39వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 18వ డివిజన్ గుల్జారీ పేట నందు మహిళలతో మాటమంతి కార్యక్రమాన్ని నిర్వహించి స్థానిక మహిళలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముస్లింలకు జగన్ మోహన్ రెడ్డి అపద్ధపు హామీలను ఇచ్చి మోసగించాడని. ఒక్క ఛాన్స్ అంటూ ముస్లింలపై ప్రత్యేక అభిమానం ఉన్నట్లు నటించి మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ముస్లిం మైనారిటీలకు తీరని అన్యాయం చేశారని ముస్లింల అభ్యున్నతి కోసం గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నింటిని వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని దుల్హన్ పథకంతో మొదలుకొని రంజాన్ తోఫా, విదేశీ విద్య, తత్కాల్, దుకాణ్ మకాన్, ఇస్లామిక్ బ్యాంకు పథకాలకు వైసీపీ మంగళం పాడిందని ఇమామ్ మౌజాన్లకు అందజేసే గౌరవ వేతనం 15వేల రూపాయలు గృహాల మంజూరు మసీదుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదని, ప్రతి నియోజకవర్గానికి షాదీ ఖానా హామీ మరిచారని హాజ్ యాత్రకు ఆర్ధిక సహాయం కరువైందని ముస్లింలకు సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయని చెప్పిన పథకాలు ఏమీ అమలు చేయక జగన్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతూ ముస్లింలను మోసం చేశాడని అంటూ ఈసారి కచ్చితంగా ముస్లిం మైనారిటీలు జనసేన–టీడీపీ పార్టీలకు ఓటు వేయాలని తప్పకుండా మీ అభివృద్ధికి కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి, టీడీపీ 18వ వార్డు ఇంచార్జ్ ముస్తఖాన్, వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బుల్లెట్ ధర్మారావును మర్యాదపూర్వకంగా కలిసిన పీలేరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో రాధా రంగా మిత్రమండలి మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో కీర్తిశేషులు వంగవీటి మోహన రంగా అనుచరులు, రాధా రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు బుల్లెట్ ధర్మారావును చెన్నై జనసేన టీం ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తిరుగు ప్రయాణంలో మార్గమధ్యంలో పీలేరు నందు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గంలోని రంగా అభిమానులకు పవన్ కళ్యాణ్ అభిమానులకు ధన్యవాదాలు తెలుపుతూ రంగా ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం. రంగా అందరివాడు ఆయనకు కులము లేదు, మతం లేదు. ఆయనకు అన్ని కులాల్లో అభిమానులు ఉన్నందున ఉమ్మడి రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు లక్షల 50 వేల విగ్రహాలు పైగా ఉన్న ఏకైక ప్రజా నాయకుడు వంగవీటి మోహనరంగా. అదే ఆశయాలతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్ని కులాల వారిని కలుపుకుంటూ ఆయన ముందుకు సాగుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీకి రాధా రంగా మిత్రమండలి మద్దతు పలుకుతూ రాబోయే ఎన్నికలలో పొత్తులో భాగంగా పవన్ కళ్యాణ్ ఉమ్మడి అభ్యర్థులు ఎవరికైతే కేటాయిస్తారో ఆ అభ్యర్థిని భారీ మెజారితో గెలిపిస్తామని బుల్లెట్ ధర్మారావు ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమానికి నాయకులు రాధా రంగా మిత్రమండలి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, అనిల్ రాయల్, తులసి యాదవ్, వెంకన్న, కలప రవి మరియు రంగా అభిమానులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా నేతల కారణంగా విహారి ఆంధ్రా క్రికెట్ టీమ్‌ని వీడారు



శతఘ్ని న్యూస్: విజయనగరం: వైకాపా నేతల కారణంగానే క్రికెటర్ హనుమ విహార్ ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి వైదొలగారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. క్రీడలపై కూడా వైసీపీ దౌర్భాగ్య రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. ప్రతిభావంతుడైన క్రికెటర్ హనుమ విహారిని వేధించారని, ఇంతకంటే సిగ్గుచేటు విషయం ఇంకేముంటుందని అన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారుల జీవితాలతో చెలగాటమాడటం బాధాకరమన్నారు. వైకాపా నాయకులు అన్నింటిలో నీచ రాజకీయాలు ఆడుతున్నారని, రాష్ట్ర ప్రతిష్టను అన్నివిధాలా నాశనం చేశారని దుయ్యబట్టారు.